# Sri Ganesha Bhujangam- శ్రీగణేశ భుజఙ్గమ్

| | Meaning |
|---|---|
| రణత్క్షుద్రఘణ్టానినాదాభిరామం<br>చలత్తాణ్డవోద్దణ్డపత్పద్మతాళమ్\|<br>లసత్తున్దిలాఙ్గపరివ్యాలహారం<br>గణాధీశమీశానసూనుం తమీడే\|\|1 | మ్రోగుచున్న చిరుగజ్జల సవ్వడిచే మనోహరుడు, తాలమునను సరించి ప్రచండతాండవము చేయుచున్న పాదపద్మములు కలవాడు,బొజ్జపై కదలుచున్న సర్పహారములున్న వాడు, ఈశ్వరపుత్రుడు అగు గణాధీశుని స్తుతించుచున్నాను. |
| ధ్వని ధ్వంసవీణాలయోల్లాసి వక్త్రం<br>స్ఫురచ్ఛుణ్డ దణ్డోల్లసద్బీజపూరమ్<br>గలద్దర్పసౌగన్ధ్యలోలాలిమాలం<br>గణాధీశమీశానసూనం తమీడే \|\| | ధ్వని ఆగుటచే వీణానాదమందలి లయచే తెరచిన నోరు కలవాడు,ప్రకాశించుతొండముపై విలసిల్లు బీజపూరమున్నవాడు,మదజలంకారుచున్న బుగ్గలపైఅంటుకొన్న తుమ్మెదలు కలవాడు.ఈశ్వర పుత్రుడు అగు గణాధీశునిస్తుతించుచున్నాను. |
| ప్రకాశజ్జపారక్తరత్నప్రసూన<br>ప్రవాలప్రభాతారుణజ్యోతిరేకమ్\|\|<br>ప్రలమ్బోదరం వక్రతుణ్డైకదన్తం<br>గణాధీశమీశానసూనుం తమీడే\|\| 3 | జపాపుష్పము, ఎర్రని రత్నము, పువ్వు, చిగురుటాకు , ప్రాత:కాల సూర్యుడువీటన్నిటి వలే ప్రకాశించుచున్న తేజోమూర్తి, ప్రేలాడు బొజ్జ కలవాడు, వంకరయైన తొండము ఒకే దంతము కలవాడు ఈశ్వర పుత్రుడు అగు గణాధీశునిస్తుతించుచున్నాను. |
| విచిత్ర స్ఫురద్రత్నమాలాకిరీటం<br>కిరీటోల్లసచ్చన్ద్రరేఖావిభూషమ్\|<br>విభూషైక భూషం  భవధ్వంసహేతుం<br>గణాధీశమీశానసూనుం తమీడే\|\|4 | విచిత్రముగా ప్రకాశించు రత్నమాలా కిరీటము కలవాడు,కిరీటముపై తళతళలాడుచున్న చంద్రరేఖాభరణమును ధరించిన వాడు, ఆభరణములకే ఆభరణమైన వాడు,సంసార దు:ఖమును నశింపచేయివాడు, ఈశ్వర పుత్రుడు అగు గణాధీశునిస్తుతించుచున్నాను. |
| ఉదఞ్చద్భుజావల్లరీ ద్రుశ్యమూలో _<br>చ్చలద్భ్రూలతా విభ్రమభ్రాజదక్షమ్\| | పైకెత్తిన చేతుల మొదలులు  చూడ దగినట్లున్న వాడు,కదలుచున్న కనుబొమలవిలాసముతో ప్రకాశించు |

| | |
|---|---|
| మరుత్సున్దరీచామరైః సేవ్యమానం<br>గణాధీశమీశానసూనుం తమీడే|| 5 | నేత్రములు కలవాడు,దేవతాస్త్రీలచే చామరములతోసేవించబడుచున్న వాడు, ఈశ్వరపుత్రుడు అగు గణాధీశుని స్తుతించుచున్నాను. |
| స్ఫురన్నిష్ఠురాలోలపింగాక్షి తారం<br>కృపాకోమలోదారలీలవతారమ్|<br>కలాబిన్దుకం గీయతే యోగి వర్యై-<br>ర్గణాధీశమీశానసూనుం తమీడే||6 | ప్రకాశించుచున్న వి,కఠినమైనవి, కదలుచున్న వి, పింగళ వర్ణము కలవి, అగు కంటిపాపలు కలవాడు, కృపచే కోములుడై ఉదారలీలాస్వరూపుడు, కలాబిందువునందున్న వాడుగా యోగివరులచే స్తుతింపబడు వాడు, ఈశ్వరపుత్రుడు అగుగణాధీశుని స్తుతించుచున్నాను. |
| యమేకాక్షరం నిర్మలం నిర్వి కల్పం<br>గుణాతీతమానన్దమాకారశూన్యమ్|<br>పరంపారమోంకారమామ్నాయగర్భం<br>వదన్తి ప్రగల్భం పురాణం తమీడే||7 | ఏ గుణాధీశుని ఏకాక్షరము, నిర్మలము, నిర్వికల్పము, గుణాతీతము, ఆనందస్వరూపము, నిరాకారము, సంసార సముద్రమున కవతలి తీరమునందున్నది, వేదములు తనయందు కలది అగు ఓంకారముగా పండితులు చెప్పుచున్నారో,ప్రగల్భుడు, పురాణ పురుషుడు, అగు ఆ వినాయకుని స్తుతించుచున్నాను. |
| చిదానన్దసాన్ద్రాయ శాన్తాయ తుభ్యం<br>నమో విశ్వకర్త్రే చ హర్త్రే చ తుభ్యమ్|<br>నమోంనన్త లీలాయ కైవల్య భాసే<br>నమో విశ్వబీజ ప్రసీదేశసూనో ||8 | జ్ఞానానందముతో నిండినవాడవు, ప్రశాంతుడవు అగు నీకునమస్కారము.విశ్వమును సృష్టించువాడవు, సంహరించు వాడవు, అగు నీకునమస్కారము.అనంతమైన లీలలు కలిగి ఒకడిగానే ప్రకాశించు నీకు నమస్కారము.ప్రపంచమునకు బీజమైన వాడా! ఈశ్వరపుత్రుడా! ప్రసన్నుడవగుము. |
| ఇమం సుస్తవం ప్రాతరుత్థాయ భక్త్యా<br>పఠేద్యస్తు మర్త్యో లభేత్సర్వకామాన్|<br>గణేశప్రసాదేన సిద్ధ్యన్తి వాచో<br>గణేశే విభౌ దుర్లభం కిం ప్రసన్నే|| 9 | ఉదయముననే నిద్రలేచి భక్తితో ఈ మంచి స్తోత్రమును ఏ మానవుడు పఠించునోఅతడు అన్నికోరికలను పొందును. గణేశుని అనుగ్రహముచే వాక్కులుసిద్ధించును .అంతటా వ్యాపించిన గణేశుడు ప్రసన్నుడైనచో పొందలేనిదిఏముండును? |